# పేదల సంక్షేమానికి.. అనేక పథకాలు

## బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యం

- కంటోన్మెంట్‌లో ఉచిత నీటి పథకానికి శ్రీకారం చుట్టిన కేసీఆర్
- రెండో వార్డు పాదయాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

కంటోన్మెంట్, ఏప్రిల్ 25: కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కారు జోరు కొనసాగుతున్నది. ప్రజల్లో అదే ఉత్సాహం ఉరకలేస్తుంది. ఎక్కడ చూసినా జనం బీఆర్ఎస్‌ను అక్కున చేర్చుకుంటున్నారు. మాజీ సీఎం కేసీఆర్ కంటోన్మెంట్‌లో ఉచిత నీటి పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని గుర్తు చేసుకోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలు జరిగిన తీరును చర్చించుకుంటున్నారు. అదేమాదిరిగా మూడు దశాబ్దాల పాటు దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృద్ధిని ఆయన కూతురు, బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు స్థానికులు వివరిస్తున్న తీరుతో గులాబీ దళంలో నూతనోత్సాహం ఉప్పొంగుతుంది. ఈ క్రమంలో గురువారం రెండో వార్డు రసూల్‌పురాలోని గన్‌బజార్ ప్రాంతంలో మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి పాదయాత్రకు బీఆర్ఎస్ పార్టీ నివేదిత శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గన్‌బజార్ ప్రాంతంలో జై కేసీఆర్, జై బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తింది.

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గన్ బజార్‌తో పాటు పలు బస్తీల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అభివృద్ధి కోసం పాటు పడే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నివేదిత మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత అన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, పనులేవీ జరగడం లేదని విమర్శించారు. కంటోన్మెంట్‌లో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని నివేదిత విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దేవలపల్లి శ్రీనివాస్, వాహబ్, అజ్జు, సమీర్, ఫసీ, రఘురామన్, ఆంజనేయులు, జిలానీ, నర్సింహ, మల్లేశ్, మహేశ్, తబ్రేజ్, సురేశ్, పొన్నాల బాబు, ప్రవీణ్ , చంద్రకాంత్ పాల్గొన్నారు.


రసూల్‌పురాలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రం అందజేసి ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత


గన్‌బజార్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్‌లు


బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరుతూ మహిళకు కరపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్


గన్‌బజార్‌లో వృద్ధురాలిని ఆరోగ్యం ఎలా ఉందంటూ ఆప్యాయంగా పలకరిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత


బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను ఆశీర్వదిస్తున్న ముస్లిం మహిళ


గన్‌బజార్‌లోని ఓ దుకాణాదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

## బత్తుల భూపాల్‌కు ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూని వర్సిటీ, ఏప్రిల్ 25: ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగంలో బత్తుల భూపాల్ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ ఎం. రమణ పర్యవేక్షణలో 'రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్ అండ్ ఇట్స్ ఇంప్లిమెంటేషన్: ఎ కేస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ 2009 టు 2016'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి భూపాల్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన భూపాల్ ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు.

## కురుక్షేత్ర -24 క్రీడాపోటీలు ప్రారంభం

బంజారాహిల్స్, ఏప్రిల్ 25: బంజారాహిల్స్ రోడ్డు నంబర్. 12లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్( జేఎన్ఐఏఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే 'కురుక్షేత్ర-2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యా యి. కళాశాల రిజిస్ట్రార్ డా.డి.సురేశ్ ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ..రాష్ట్రంలోని పలుప్రాంతాల్లోని 10 ఆర్కిటెక్చర్ కళాశాలల నుంచి 12 రకాలైన క్రీడల్లో విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. క్రీడలతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, ఫొటోగ్రఫీ, జర్నలిజం, తదితర అంశాల్లో కూడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ శాలిని, కో ఆర్డినేటర్ ఏకే సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## 'ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడించాలి'

ఉస్మానియా యూనివర్సిటీ: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించి, బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేశ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు మెజార్టీ స్థానాలు కట్టబెట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి, పరీక్షలు నిర్వహించగా, వాటిలో ఉద్యోగాలు సాధించిన వారికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నియామక ఉత్తర్వులు మాత్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. అంతకు మించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం, వరుస నోటిఫికేషన్లు ఇస్తామని నిరుద్యోగులను నిండా ముంచిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.


సంస్కృత అకాడమీ ఎదుట చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం

## చలివేంద్రం ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 25: ఉస్మానియా యూనివర్సిటీలోని సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ప్రతి ఏటా వైశాఖ మాసంలో ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం మాట్లాడుతూ బాటసారులకు శుద్ధమైన తాగునీరు అందించే సంకల్పంతోనే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఏటా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని గుర్తు చేశారు.

## పిల్లలతో కలిసి మహిళ అదృశ్యం


సూర్యసిద్ధార్థ్, లక్ష్మీనక్షత్ర, రాజలక్ష్మి (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 25: భర్తతో గొడవపడి పిల్లలతో సహా ఓ మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామ్‌నగర్ గుండు ప్రాంతంలో అడిక్‌మెట్ బాలా జీ నగర్‌లో నివాసముండే నర్సింహ వృత్తి రీత్యా న్యాయవాది. అతడు రాజలక్ష్మి (32)ని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి లక్ష్మీ నక్షత్ర (6), సూర్య సిద్ధార్థ్ (5) ఇద్దరు సంతానం. ఈ నెల 13న భార్యాభర్తలు ఇద్దరూ గొడవపడ్డారు. ఆ తరువాత రాజలక్ష్మి తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది.బంధువులు, సన్నిహితుల వద్ద వాకబు చేసినా ఆమె ఆచుకీ లభించలేదు. ఈనెల16న నర్సింహ తండ్రి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని రాజలక్ష్మికి చేరవేసేందుకు ఎంతగానో ప్రయత్నించారు.అయినా ఫలితం లేదు.నర్సింహ తమ ఫిర్యాదును వాట్సప్, మెయిల్ ద్వారా పంపించారు. పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


వర్సిటీ: పద్మారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


సికింద్రాబాద్: నామాలగుండులో కార్పొరేటర్ సామల హేమ ప్రచారం


అడ్డగుట్ట: మెట్టుగూడలో కార్పొరేటర్ రాసూరి సునీత ప్రచారం

## ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం

ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్/అడ్డగుట్ట, ఏప్రిల్ 25: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో డివిజన్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ పద్మారావును ఆయన సొంత నియోజకవర్గమైన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బీఆర్ఎస్ నాయకులు గంగాపురం ఆంజనేయులుగౌడ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

**సీతాఫల్‌మండి డివిజన్‌లో..** సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ గురువారం ఇంటింటా ప్రచారం చేశారు.. పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ హేమ ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లను కోరారు. అదేవిధంగా కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని నామాలగుండు బీఎన్ ఆర్ గార్డెన్ వద్ద నాయకులు, మహిళలతో కలిసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయనున్నట్లు పేర్కొన్నారు.

**పద్మారావుకు మద్దతుగా మెట్టుగూడలో..**

నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పెద్దపీట వేసే పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత కోరారు. సాయంత్రం వేళల్లో సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా డివిజన్ పరిధిలోని డీబీఆర్ లైన్, తదితర ప్రాంతాల్లో పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటును అభ్యర్థించారు.






## ఆర్ట్స్ కళాశాల ఆవరణలో..

మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మాల విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 133 కిలోల భారీ కేక్ కట్ చేసి గురువారం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చినేని వెంకట్, అద్దంకి ఓఫిర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి, ప్రజలకు హక్కులు లభించేందుకు కారణమైన రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు దేశ ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గడ్డం అశోక్, వెంకట్‌రాములు, కిరణ్, ప్రశాంత్, తరార్, ఎల్చాల దత్తాత్రేయ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.
–ఉస్మానియా యూనివర్సిటీ

## టీఎంహెచ్‌ఈయూ కార్యాలయం ప్రారంభం

అంబర్‌పేట : నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రిలో గురువారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయాన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో పునః ప్రారంభించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కె.శంకర్ ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ ఆర్ఎంఓ డా.జయలక్ష్మి, డాక్టర్ చంద్రశేఖర్, ఏఓ మోహన్ దాస్, టీఎంహెచ్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్‌తో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఫీవర్ హాస్పిటల్ బ్రాంచ్ అధ్యక్షురాలు లావణ్య, జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ పద్మజ, జనార్దన్, జాయింట్ సెక్రటరీ సంతోష్, సత్యనారాయణ, ఏఐటీయూసీ యూనియన్ ప్రెసిడెంట్ ఖమ్రుద్దీన్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


టీఎంహెచ్‌ఈయూ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డా.కె.శంకర్

## దోమల నియంత్రణకు నిరంతరం కృషి

**అడిషనల్ కమిషనర్ రవికిరణ్**

మారేడ్‌పల్లి/సికింద్రాబాద్, ఏప్రిల్ 25: దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ వ్యాధులను అరికట్టడంలో ఎంటమాలజీ సిబ్బంది ప్రధాన భూమికను పోషిస్తుందని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ (హెల్త్ అండ్ శానిటేషన్) రవి కిరణ్ అన్నారు. గురువారం మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట సర్కిల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కమిషనర్ రవి కిరణ్ మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న మొత్తం ఎంటమాలజీ సిబ్బంది దోమల నిర్మూలనకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. బస్తీలు, కాలనీల్లో ఎప్పటికప్పుడు ఫాగింగ్‌తో దోమల నియంత్రణ చేయడంతో పాటు ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అనంతరం జీహెచ్ఎంసీ చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ...ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవంగా గుర్తించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట డిప్యూటీ కమిషనరల్ సమ్మయ్య, సికింద్రాబాద్ జోనల్ సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, ధనా గౌడ్, డివిజనల్ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సీతాఫల్‌మండిలోని టీఆర్టీ క్వార్ట్స్‌లో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది



మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రవికిరణ్, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు తదితరులు

**అవగాహన ర్యాలీ**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సీతాఫల్‌మండిలోని టీఆర్టీ క్వార్టర్స్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ 29 సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## హక్కులు సాధించే వరకు పోరాటం

కాచిగూడ,ఏప్రిల్ 25: బీసీలకు రాజ్యాంగ హక్కులను కల్పించే వరకు పోరాటం ఆగదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, క్రీమిలేయర్‌ను రద్దు చేయాలని పేర్కొన్నారు. బీసీల సమస్యలపై త్వరలో జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలను చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నర్సింగ రావు నామినేషన్



బొల్లారం,ఏప్రిల్ 25:బొల్లారం ఆదర్శ నగర్‌కు చెందిన టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జనగామ నర్సింగరావు గురువారం కంటోన్మెంట్ ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆదర్శ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నామినేషన్ దాఖలు చేయడానికి బోర్డు కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.ప్రతాప్, ఎస్సీసెల్ కార్యదర్శి మధుసూదన్ రావు, డీఆర్ శ్రీనివాస్,అనురాధ,నాగరాజు గౌడ్,కైలాస్ గౌడ్,కట్టెల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి వట్టికూటి రామారావుగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 25: జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామారావుగౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు.

## సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి



బేగంపేట్, ఏప్రిల్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కోట నీలిమా అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో దానం నాగేందర్ గెలుపు కోసం ప్రచార రథాన్ని గురువారం బేగంపేట్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట నీలిమా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు అర్హులైన వారికి పథకాలు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

**IN THE COURT OF THE HON'BLE 1ST JUNIOR CIVIL JUDGECITY CIVIL COURT AT : SECUNDERABAD**

**O.S.NO. 567 OF 2020**

Between:
UNION BANK OF INDIA (e-ANDHRA BANK),
Secunderabad Club Branch ...PLAINTIFF
AND
K.S.PRAVEEN KUMAR ...DEFENDANT

**SUMMONS**

To,
K.S.PRAVEEN KUMAR,
S/o Satyanarayana, Age: 37 years
Plot No.44, Swarna Bharathi Colony,
New Bowenpally,Secunderabad-500011.
Cell No.:8897903456.

Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs. 8,36,076/-** along with cost and subsequent interest against you. The summons/notices sent to you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **01-05-2024** at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.

"BY ORDER OF THE COURT"
P.NAGA DURGA PRASAD
Advocate